# క్రీడాభిరామము - మూడవ భాగము

కర్ణాటి

కటిభారంబును చన్నుదోయి భరమున్ గల్పించె నా బ్రహ్మ పి
న్నటి కౌదీగకు మున్న యిప్డు విమలార్ణఃపూర్ణమై యున్న యీ
ఘటిబారం బొక డెక్కుడయ్యె ననినన్ కర్ణాటి క్రాల్గన్నులన్
బటి తాళింపుచు నవ్వె నీలకబరీభారంబు కంపింపగాన్

అనుచు గోవింద మంచన శర్మ నర్మసఖుండగు టిట్టిభుండును దానును హట్టమార్గంబున జనునప్పుడు

జిగురుటుండలు నించి డాచేతి యందు
పెద్ద యేనుగుదంతంబు పెట్టి బెట్టి
యింతులకు బ్రీతిగా మైలసంత లోన
సుసరభేత్తని ఘోషించె జోటి యొర్తు

ఇది యేమి ఘోషించుచున్నయది కిరాటకులరత్నంబ! నీవు తేటపడ నెరింగి మాకు నెరింగింపు మనుచు మంచనశర్మ యడిన

ముసిముసినవ్వుతో నతని మోము గనుంగొని వైశ్యు డిట్లనున్
రసికకులావతంసుడవు బ్రాహ్మణ యింతకుమున్నెరుంగవే
యసమశరాలయంబునను హత్తిన పెంద్రుక కప్పు వోవగా
పసరు సమీరణం బయిన వేడుక మందిది కొందు రంగనల్

కమఠావతారంబు గైకొన్న దైత్యారి
    కమనీయ చరమ భాగంబు వోలె

నాదియుగంబునం దావిర్భవించిన
    జిననాథదేవుని శిరసు వోలె
కసటు వోవగ తోమి కడిగి బోరగిలంగ
    బెట్టిన తామ్రంపు బిందె వోలె
గంగ మట్టియ తోడ సాంగత్య మెడలిన
    నునుపారు ముని మిట్టనుదురు వోలె

చిరుత ప్రాయంపునాటి సజ్జికపు జాయ
తొలు సమర్తయ కాలంపు విలసనమున
తరుణులకు పంచబాణ మందిరములమరు
సుసరభేత్తను నీ మందు సోకినపుడు

ఇది నిర్యాస మయంబును సరభేదన సమర్థంబును నగుటం జేసి సుసరభేత్తను నామంబు దీనికిం గలిగె కామనిలయాఘాట రోమాటవీ సముత్పాటన

పరిపాటికై పాటలగంధులు దీనిం బాటింతు రనుచు నెరింగించి యట పోవంబోవ ముందంట వెలిపాళెంబు మధ్యప్రదేశంబున హాలికవాటి యందు

నొక్క చక్కని జవరాలు కట్టెర్ర తొగరుం గర్రల యొల్లియయెర్ర కలనితంబభారంబున నమర్చి బాలార్క కిరణ సంపర్కంబున చాంపేయ కుసుమ

చ్ఛద చ్ఛాయా దాయాదంబులైన యవయవంబులు మిసమిస మెరవం కుక్కుటాసనంబునం గూర్చుండి

పామరభామ

కండుకకేళి సల్పెడు ప్రకారమునం బురుషాయితక్రియా
తాండవరేఖ చూపెడు విధంబున పామరభామ లేత యా
రెండ ప్రభాతవేళ రచియించె నితంబభరంబు జన్నులున్
కుండలముల్ కురుల్ కదల గోమయపిండము లింటి ముంగిటన్

అప్పామరభామారత్నంబు నుద్దేశించి

పొలపములు లేవు కరివంక బొమల యందు
చిన్ని నగవులు లేవు లేజెక్కులందు
కలికితనములు లేవు క్రాల్గన్నులందు
కాపుటిల్లాండ్ర కిట్టి మౌగ్ధ్యముల యొప్పు

అటచని వీథీవిటంకంబున టిట్టిభుండు విటపేటికా ప్రకామ ఘటిత కృకాటికా నికట చేటికానుయాత యగు కర్ణాటాంగనం గనుంగొని

కర్ణాటాంగన

కుసుమం బెట్టిన చీరకొంగు వొలయం గ్రొవ్వారు పాలిండ్లపై
ద్రిసరంబుల్ పొలుపార వేణి యవటూద్దేశంబుతో రాయ న
ప్పస మెవ్వాడొ యొకండు రాత్రి సురతప్రౌఢిం దనుం దేల్చినన్
వసివాళ్ వాడుచు వచ్చుచున్నయది కర్ణాటాంగనం జూచితే

వాహకుండెక్కి విడిచిన వారువంపు
గొదమయును బోలి రతికేళి మదము డిగ్గి
అలసభావంబు తోడ కర్ణాటవేశ్య
వచ్చుచున్నది యదె విప్రవర్య కంటె

ఈమరి యింక నొక్కమరి యింకొకమా రికనొక్కమారు నా
నోములపంటగా యనుచు నోవుల బెట్టుచు రే యొకండు నా
ల్జాములు దీనితో కుసుమసాయక తంత్రము సల్పబోలు లే
దా మృగశాబనేత్ర యఖిలాంగకముల్ వసివాళ్ళు వాడునే

అనిన మందస్మితంబుతో గోవింద మంచనశర్మ నర్మగర్భంబుగా దర్భాంకురాలంకృతంబులగు తన కరపంకజంబులం గర్ణపుటంబులు ముట్టుకొని
పూతిమాషగోత్రంబును మంచన నామధేయంబునుం జెప్పి నమస్కరించి యిట్లనియె

పంచారించిన నీ పయోధరము లాస్ఫాలింతునో లేతబొ
మ్మంచున్ గెంజిగురాకుమోవి ఱిసిధాత్వర్థం బనుష్టింతునో
పంచాస్త్రోపనిష ద్రహస్య పరమబ్రహ్మ స్వరూపంబు నీ
కాంచీదామ పదంబు ముట్టుదునొ యో కర్ణాట తాటంకిణీ

వ్రాలని నీ చన్నులతో
వ్రాలెడు జక్కవలు సరియె వలలం బెట్టం
జాలెడు నీ కన్నులతో
బాలకి సదృశములె వలలబడు మత్స్యంబుల్

చాటుప్రౌఢి బిసాళమాడెదవు కాసల్నాటి బాపండవో
శాటీహాటక నిష్కముల్ వెలిగ జంఝూటంబు చాలించు క
ర్ణాట స్త్రీలు కటారికత్తియలటే రాపాడగా బట్టగా
డా టా లీడ గుణింపరాదు పెరచోటం బోలె బైపాటునన్

దిట్టబాపండు నడువీథి దెగడి పలికె
గూట మీక్షింప దెమ్మొ కిరాట నేడు
పన్నిదము వీని మెడనున్న జన్నిదములు
సవరగా గ్రుత్తు క్రొత్త పుంజాలదండ

అనుటయు విప్రుం డిట్లనియె

ముసుగు వెట్టిన నేమి ముత్యాల కమ్మల
    క్రొమ్మించు లీలలు గులుకరించె
మోము వంచిన నేమి మొలకనవ్వుల కాంతి
    చెక్కుటద్దములపై జీరువారె
చూడకుండిన నేమి సొబగురెప్పల మించి
    తేట వాల్మెరుగులు దిచ్చరించె

చాటు చేసిన నేమి చక్రవాకుల బోలు
    పాలిండ్ల మెరుగులు బయలుపడియె

సిగ్గు నటియించి మాపేడ్క చిన్నబుచ్చి
యేల యిటు పిసాళించె దిందేమి సిద్ధి
కాముసామ్రాజ్య పట్టంబు గట్టి నన్ను
కౌగిలింపంగ గదవె యో కరణకాంత

అని చిరునవ్వు నవ్వుచు గోవింద మంచనశర్మ నర్మసఖుండును దానును నట పోవబోవ ముందట

జూదము

పరివేష్టించి ప్రజాకదంబకము పైపై వ్రాలి వీక్షింపగా
బరహస్తంబున నొత్తుకాండ్రు నపలాపప్రౌఢి బోధింప పా
మరులై పన్నిదమాడి యోడి మరి దుర్మానంబుతో నాటగో
ల్పిరి వేశ్యా వలయాభిసంవళిత ముళ్ళార్చె గోవిందునిన్

సంగాసంగ జయాజయంబు పరిహాస ప్రస్ఫుటాశ్లీల భా
సాంగం బాకలితాంతరా వలయ కక్ష్యాభాగ ముద్రాలస
ద్భంగీ నిష్టిత కాష్ఠ శంకుకము పాపద్యూత మీ పన్నిదం
బంగీకారము సేయువారి మొలలం బ్రాపించు కౌపీనముల్

నీకునౌ నీకునౌ నంచు నెమకి నెమకి
ముగుదలగు వారి భ్రమియించి మోసపుచ్చు
పశ్యతోహరు డత్యంత పాపబుద్ధి
పట్టణములో దగుల్పరి పందెగాడు

అనుచు నట ముందట శతానంద గేహినీ కరరుహ ప్రరోహ శిఖర ముఖర వీణాక్వాణ పాణింధమం బైన మధురస్వరంబున

కరణకాంత

విజ్జోడుపడ విడ్డ పెంద్రుకజందెంబు
 వలిగుబ్బపాలిండ్ల కెలకు లొరయ
కరమూలమున వెండి మొరవంక కడియంబు
 మూడుమూలల లింగముద్ర లొత్త
జంగాళముగ బిందె సవరించి కట్టిన
 మడు గొంటిపొరను లోదొడలు మెరయ
పలితంపు విచ్చుటాకుల దుద్దుగమ్మలు
 నిద్దంపు చెక్కుల నీడజూడ

నోరుగంటి పురములో నోరగ్రంత
పెద్ద యెలుగున నమ్మె సంపెంగనూనె
కోకిలము పంచమశృతి గొసరినట్లు
కనుమయవ్వలి దేశంబు కరణకాంత

గానులకన్నె

పలికినప్పుడు తేనియ లొలికిపడెడు
జళుకుచూపుల క్రొమ్మించు లులుకుపడెడు
ములికినాటిది కాబోలు చెలి కిరాట
కలికి చిలుకల కొలికి యీ తెలికిజోటి

ఈ నళినాక్షి దా దిరుపుటెద్దు ప్రతోదము మోసి రొప్పుచున్
గానుగపట్టెపై దిరుగ గట్టిడి టిట్టిభ మందరాద్రి మం
థానక మథ్యమాన తిమిధామ జలభ్రమి మండలం బధి

ష్టానముగా భ్రమించు నల సంపదచేడియ బోలకుండెనే

మీనవిలోచనంబులును మీటిన ఖంగను గుబ్బచన్ను లిం
పైన వచోమృతంబు సొగసైన మదాలస మందయానముం
గా నొనరించి దీని గణికామణి జేయక నిర్దయాత్ముడై
గానులదాని జేసిన వికారవిధిం తలమొత్తగా దగున్

అట యుత్తరంబునం గత్తెరనొత్తి పెక్కువన్నెల పొత్తుల బహువిధనర్తనల హత్తించి యెత్తి కట్టిన పూగొత్తులు మత్తకోకిల కలహంస దాత్యూహ
వ్యూహంబులుం గలిగిన మోహరివాడ యందు

కుట్రపువాడు

కొలుచును జేనవెట్టి కుచకుంభయుగం బెగడిగ్గ కన్ను క్రే
నల బరికించు గక్షముల పైచును దృష్టులు మాటిమాటికిం
గలికితనంబునం దరచుగా నగు సౌచికపల్లవుండు గం
చెల వెస గుట్టియాడు వెలచేడియకున్ విషయాభిలాషియై

అనుచు నవ్వాడ గడచి యట యుత్తరంబునను నప్పుడు ముందట నొక యింటి మరుంగున మచ్చెకంటిం బొడగని